# ఉపోద్ఘాతం -న్యూనతా భావాలు

## Introduction-Inferiority Complexes

ఇంతవరకు కొండ మీద ప్రసంగంలో యేసు మనకు ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులను బోధించాడు. బలమైన గుణంతో మన లక్ష్యాల వైపుకు కదలగలిగే శక్తిని మనలో నుండి దొంగిలించు ఉచ్చువేసే గుంటలను (pitfalls) గూర్చి ఆయన మనల్ని హెచ్చరించాడు. “పరలోకమందు నిధులను దాచుకొనుటకై” సరియైన లక్ష్యాలను యేసు మనకు ప్రదర్శించాడు. మన స్వాభావికమైన భౌతిక అవసరతల కొరకైన సంతృప్తిని పొందేలా, అలాగే మన స్వాభావికమైన ఆత్మీయ అవసరతల కొరకైన సంతృప్తిని పొందేలా మన నీతిని ఎలా సాధకం చేయాలో ఆయన మనకు బోధించాడు. దేవుని రాజ్యమును మరియు ఆయన నీతిని మొదట వెదకడాన్ని బట్టి మన భౌతిక అవసరతల సంతృప్తిని గూర్చి యేసు మనకు అభయమిచ్చాడు. మన ఆత్మీయ అవసరతలన్నియు ఈ జీవిత కాలంలో సంతృప్తిపరచబడకపోవచ్చు. కాని మనకు నిరీక్షణ ఉంది, కాబట్టి మనం సంతృప్తిపరచబడుతున్నాం. తీర్పు దినమున మన పరలోకపు తండ్రియైన దేవుని నుండి మనం పొందే ప్రతిఫలాలు ఈ నిరీక్షణలను నెరవేరుస్తాయి. సంతోషంగా ఎలా ఉండాలో ఆయన మనకు బోధించాడు.

గత పాఠాలలో వాడబడిన పట్టికలు క్రింద ఉన్నాయి. మత్తయి సువార్త 7వ అ॥ అభ్యాసంలోనికి మనం వెళ్లే ముందు గతంలో చెప్పబడిన సంగతులు పునఃపరిశీలన చేయడానికి అవి ఉపయోగపడవచ్చు.

ఈ పటం 2వ భాగం, తొమ్మిదో పాఠంలో వాడబడింది.

| | | |
|---|---|---|
| యేసు బోధించిన ఉద్రేక వైఖరులు. ఇవి జీవ నియమములైయున్నాయి. అవి తప్పక నేర్చుకోబడాలి. | ప్రజలు వారి పరిసరము నుండి సంతృప్తిని వెదుకుటకు పురికొల్పు స్వాభావిక అవసరతలు. | గెలుపుల చేత భద్ర పరచబడిన సంతోషం మరియు ఇతర ఆశీర్వాదాలు మొదటి రెండు వరుసలలో ఉన్నవి. గుణమునకు పునాది |

| | | |
|---|---|---|
| ఆత్మవిషయమై దీనులైన వారు ధన్యులు. | మానవుని ప్రాథమిక అవసరతలు:<br>మన ఆహారం మరియు వస్త్రముల కొరకైన అవసరతలను గూర్చి దేవునికి తెలుసని యేసు మనకు అభయమిచ్చాడు మత్తయి 6:25. | పరలోకరాజ్యము. |
| దుఃఖపడువారు ధన్యులు. | | ఓదార్చబడుదురు. |
| సాత్వికులు ధన్యులు. | భద్రత గల మానసిక వాతావరణం కోసం నియమములు స్థాపించబడ్డాయి. మత్తయి 6:21-26.<br>మన సామాజిక అవసరతల కొరకైన సంతృప్తిని పొందడానికి యేసు మనకు ప్రాముఖ్యమైన నియమం ఇచ్చాడు. మత్తయి 7:12. | భూలోకమును స్వతంత్రించుకొందురు. |
| నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు. | మన లైంగిక అవసరతల సంతృప్తి కొరకు దేవుడు వివాహాన్ని స్థాపించియున్నాడు. మత్తయి 5:27-32. | తృప్తిపరచ బడుదురు. |
| కనికరము గల వారు ధన్యులు. | నిత్యత్వమైన ఆత్మ జీవితానికి అవసరం. మత్తయి 6:25. | కనికరము పొందుదురు. |
| హృదయశుద్ధిగల వారు ధన్యులు. | (మరణమందు మన శరీరాన్ని వదిలిపెట్టు మనలోని భాగం -ఆత్మ). మహిమ, ఘనత మరియు అక్షయత | దేవుని చూచెదరు. |
| సమాధానము పరచువారు ధన్యులు | కొరకైన మన అవసరతల నిమిత్తం మన మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి సంతృప్తిని వెదుకుతాయి. రోమా 2:7. | దేవుని కుమారులనబడుదురు. |
| నీతినిమిత్తము హింసింపబడు వారు ధన్యులు. | | పరలోక రాజ్యమువారిది. |

క్రైస్తవుని ప్రపంచ దృక్పథం యొక్క అభివృద్ధి కొరకు యేసు ఉపయోగించిన పదజాలాలు క్రింద ఉన్నాయి: దయచేసి 4వ భాగం యొక్క ఉపోద్ఘాతాన్ని చూడండి.

5వ భాగంలోని మన పాఠాలలో యేసు మన ఆలోచనలను మనం నివసిస్తున్న ప్రదేశాలలో ఉన్న ప్రజల వైపుకు త్రిప్పును. మన తోటి వారితో మనం ఎలా ఉండాలి? మనం మన క్రైస్తవ జీవితాలను జీవించగలిగితే ప్రతి ఒక్కటి గొప్పగా ఉంటుందని ప్రజలు కొన్ని సార్లు ఆలోచించవచ్చు. కొంత మంది ప్రజలు పరిశుద్ధ మానవుడు అనే వైరాగి జీవితాన్ని పొందియున్నారు. ఉద్యమాన్ని నడిపించే వారి కొరకైన ఆత్మీయ ఎదుగుదలను ఉత్పత్తి చేసే నిమిత్తం కొన్ని మతాలు సన్యాసుల ఆశ్రమ దృక్పథాన్ని అభివృద్ధిపరిచాయి. అయిననూ, ప్రతి వ్యక్తిలో దేవుడు సృజించిన స్వాభావిక అవసరతలు ప్రజలతోను, అలాగే క్రీస్తునందు దేవునితోను సంబంధాన్ని గట్టిగా అడుగుతాయి.

| | | |
|---|---|---|
| | మానవుని ప్రాథమిక అవసరతలు: | |
| ఆత్మవిషయమై దీనులైన వారు ధన్యులు. | మన ఆహారం మరియు వస్త్రముల కొరకైన అవసరతలను గూర్చి దేవునికి తెలుసని యేసు మనకు అభయమిచ్చాడు మత్తయి 6:25. | పరలోకరాజ్యము. |
| దుఃఖపడువారు ధన్యులు. | | ఓదార్చబడుదురు. |
| సాత్వికులు ధన్యులు. | భద్రత గల మానసిక వాతావరణం కోసం నియమములు స్థాపించబడ్డాయి. మత్తయి 6:21-26. | భూలోకమును స్వతంత్రించు కొందురు. |
| నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు. | మన సామాజిక అవసరతల కొరకైన సంతృప్తిని పొందడానికి యేసు మనకు ప్రాముఖ్యమైన నియమం ఇచ్చాడు. మత్తయి 7:12. | తృప్తిపరచ బడుదురు. |
| కనికరము గల వారు ధన్యులు. | మన లైంగిక అవసరతల సంతృప్తి కొరకు దేవుడు వివాహాన్ని స్థాపించియున్నాడు. మత్తయి 5:27-32. | కనికరము పొందుదురు. |
| హృదయశుద్ధిగల వారు ధన్యులు. | నిత్యత్వమైన ఆత్మ జీవితానికి అవసరం. మత్తయి 6:25. | దేవుని చూచెదరు. |
| సమాధానము పరచువారు ధన్యులు | (మరణమందు మన శరీరాన్ని వదిలిపెట్టు మనలోని భాగం -ఆత్మ). మహిమ, ఘనత మరియు అక్షయత కొరకైన మన అవసరతల నిమిత్తం మన మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి సంతృప్తిని వెదుకుతాయి. రోమా 2:7. | దేవుని కుమారు లనబడుదురు. |
| నీతినిమిత్తము హింసింపబడు వారు ధన్యులు. | | పరలోక రాజ్యమువారిది. |

మనమందరం ప్రజల కుటుంబంలో జన్మించాము. మనము ఆధారపడే స్థాయిలో మన జీవితాలను ప్రారంభించాము. అనేక శోధనల ద్వారా మరియు గుర్తించదగ్గ ఇతరుల నుండి పొందిన సహాయం ద్వారా మనం స్వాతంత్ర్యపు స్థాయి అని భావిస్తున్న చోటుకు చేరుకొనియుండవచ్చు. యౌవనస్థులు "వారి ఇష్టాను సారముగా" ఎప్పుడు బయటకు వెళ్లగలరోనని గట్టిగా ప్రయత్నిస్తూ ఆనందిస్తారు. చివరికి విడుదల! అందుకే వారలా ఆలోచిస్తారు. అయిననూ, మానవ జీవితం యొక్క వాస్తవికత ఏమిటంటే- అన్యోన్యాశ్రయమైన (interdependent) సమాజంలో జీవించే బాధ్యతను మానవుడు తప్పక అంగీకరించాలి.

ఆటలలోను మరియు వ్యాపారంలోను మనం బృందాన్ని గూర్చి మాట్లాడతాము. వివాహంలోను మరియు సంఘంలోను మనం కుటుంబపరంగా ఆలోచిస్తాము (ఎఫెసీ. 5:32,33). వివాహమునందు ఇద్దరు ఒకరిగా మారతారు. అయినా ప్రతి భాగస్వామి ఒక ప్రత్యేక పాత్రను పోషించు బాధ్యత కలిగియున్నారు (మత్తయి 19:5; ఎఫెసీ. 5:22-24; కొలొస్స. 3:18-21). సంఘంలో, "ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో..." 1 కొరింథీ. 12:12. క్రీస్తు శరీరంలో కనీసం ఒక భాగం కొరకైననూ సరే ప్రతి క్రైస్తవ వ్యక్తి తప్పక బాధ్యతను తీసుకోవాలి (రోమా 12:4-8; ఎఫెసీ. 4:14-16).

ప్రతి వ్యక్తి ఆధారపడే స్థాయిలో జీవితాన్ని ప్రారంభిస్తాడు. అయితే వారు అక్కడ అలాగే ఉండిపోరు. స్వతంత్రస్థాయిలోనికి వారు ప్రవేశించేంత వరకు వారు తప్పక అడగాలి, వెదకాలి మరియు తట్టాలి (మత్తయి 7:7). వారి ఉద్రేకాలు, ప్రవర్తన మరియు ఆర్థిక లావాదేవీలు కొరకైన బాధ్యతను తీసుకొనే విషయానికి వారు పరిపక్వత చెందనంత వరకు అన్యోన్యాశ్రయమైన (interdependent) సమాజంలో బాగుగా జరిగించడానికి వారు చాలా ఎదగని వారైయున్నారు.

అయినప్పటికిని, మన జీవితాలలోని కొన్ని ప్రదేశాలలో మనం ఎల్లప్పుడూ ఇతరులపై ఆధారపడతాము. మనం ఖచ్చితంగా దైవత్వంపై ఆధారపడతాము. మానవాళి స్వాధీనపరచుకోలేని విషయాల కొరకు దేవునిపై ఆధారపడే ప్రజలు తమ శక్తిని యోగ్యమైన లక్ష్యాల కొరకు వాడటానికి విడుదల కలిగియున్నారు. ఆధారపడే ఉద్రేకము (emotion of dependency)తో జయించబడటం నుండి ఇది వ్యత్యాస మైనది. "స్తబ్దతగా ఆధారపడే వ్యక్తిగత వ్యాధి"తో బాధపడే భౌతిక పరిపక్వత గల పెద్దలు తమ గూర్చి ఆలోచించే బాధ్యతలను చేపట్టరు.

ప్రభువు సంఘంలో ఇది ఎల్లప్పుడూ చాలా తీవ్రమైన సమస్యగా ఉండి యున్నది. ఇది ప్రకృతి విరుద్ధమైనది. వారి ఇహలోక విషయంలో తమ గూర్చి తాము ఆలోచించు కొను ప్రజలు తరచూ వారి ఆత్మీయ విషయంలో ఎక్కువగా "స్తబ్దతతో ఆధారపడు"టకు అవకాశాన్ని కలిగియుంటారు (ఎఫెసీ. 4:1). వారు తమ కొరకు ఆలోచించడానికి ఒక పరిశుద్ధ మానవుడ్ని లేదా రెవరెండ్‌ని వెదుకుతారు ఇది కొన్ని సార్లు గ్రామీణ పరిభాష చేత "గురువుగారు!" అని సంబోధించబడుతుంది. ఇలాంటి వ్యక్తిగత వ్యాధి వలన కొరింథీ సహోదరులు సంఘాన్ని ముక్కలు చేయడం ప్రారంభించి నప్పుడు పౌలు తలక్రిందులైయ్యాడు (1 కొరింథీ. 1:12). మతపరమైన విషయాలలో ఆధారపడే వ్యక్తిత్వాలతో ఉన్న ప్రజలకు పరిచర్య చేయుటను గూర్చి అతడు తిమోతిని హెచ్చరించాడు (2 తిమోతి 4:1-5). దేవుని వాక్యం యొక్క వారి స్వంత అభ్యాసాన్ని ఆధారం చేసుకుని తమ గురించి తావే ఆలోచించుకోవాల్సిన అవసరత ఉంది (2 తిమోతి 2:15; రోమా 10:17).

మానవ వ్యక్తిత్వం మరియు గుణం యొక్క ఆరోగ్యకరమైన అభివృద్ధి ఇతర మానవులతో అన్యోన్యాశ్రయమైన చర్యను గట్టిగా కోరుతుంది. లోకంలో క్రైస్తవులు "ఉప్పుగా మరియు వెలుగు"గా ఉండాలనే దేవుని కోరికను నెరవేర్చటానికి కుటుంబం, సమాజం, మనం పౌరులమైన దేశం మరియు దేవుని రాజ్యం యొక్క మానవ కోణమైన సంఘం యొక్క అన్యోన్యాశ్రయమైన స్థాయిలో పనిచేసే బాధ్యతను అంగీకరించటాన్ని మనం తప్పక నేర్చుకోవాలి. దీనితో పాటుగా, స్నేహితుల కోసం దేవుడు మనలోనే ఒక అవసరతను సృష్టించాడు. ప్రజలందరూ సాంఘిక జీవులు మరియు మనకందరికి స్నేహితులు కావాలి. వారు లెక్క చేయరని చెప్పే ప్రజలైనా సరే వారు కూడా స్నేహితులను కలిగియుండాలని కోరుకుంటారు.

ప్రజలతో విజయవంతంగా స్నేహ భావంతో ఎలా ఉండాలో యేసు మనకు చెప్తున్నాడు. ఆయన మనల్ని రెండిటిని చేయవద్దని మరియు మరొక రెండిటిని చేయమని చెప్పాడు.

తీర్పు తీర్చకుడి.

మీ కొలతలను తగ్గించుకొనవద్దు.

ప్రయత్నిస్తూనే ఉండుము.

ఇతరులు మీకు ఏమి చేయాలని మీరు కోరుతున్నారో వాటిని మీరు ఇతరులకు చేయుము.

గొఱ్ఱెల చర్మం వేసుకుని నాశనానికి నడిపించే విశాల మార్గాన్ని చూపే అబద్ధ ప్రవక్తలను గూర్చి ఆయన మనల్ని హెచ్చరిస్తాడు. మనుష్యులచుట్టూ తిరిగే మతంపై చివరి హెచ్చరిక పడుతుంది. దేవుని రాజ్యము అంటే కేవలం "మాట్లాడటం" కాదు, నిత్యత్వం దేవునితో జీవించాలని కోరే శక్తి గల ముఖ్యమైన ప్రజలను అభివృద్ధిపరచుట యైయున్నది. (1 కొరింథీ. 4:20). చివరి వరుసలో మాట -"ఇప్పుడు మనం యేసును ఎరుగకపోతే తీర్పు సమయంలో ఆయన మనల్ని ఎరుగడు."

*యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారికి శాస్త్రులవలె కాక అధికారముగల వాని వలె వారికి బోధించెను.*

*మత్తయి 7:28, 29.*